




# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 26.02.25 | 24 క్యారెట్లు 80,445.00 | కిలో వెండి 1,07,636.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:127

www.vishalabharati.com


# 5 లక్షల కొత్త జాబ్స్

## ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా క్లస్టర్లు

- లైఫ్‌సైన్సెస్ రంగానికి హైదరాబాద్ చిరునామా
- ఆవిష్కరణలు, ఉత్పత్తి, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి
- పెట్టుబడులకు మరింత సులభతర విధానం
- తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేస్తాం
- బయో ఏషియా-2025 ప్రారంభోత్సవంలో సీఎం
- 11 ఫార్మా సంస్థలతో రూ.5400 కోట్ల ఒప్పందాలు
- క్వీన్స్‌లాండ్ ప్రతినిధులతో రేవంత్, దుద్దిళ్ల భేటీ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడుల సాధన ద్వారా రాష్ట్రంలో 5 లక్షలకు పైగా కొత్త ఉగ్యోగాలను సృష్టించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఔటర్ రింగు రోడ్డుతో పాటు కొత్తగా నిర్మితమయ్యే రీజినల్ రింగు రోడ్డు నడుమ ఫార్మా గ్రామాలను అభివృద్ధి


..మిగతా 2 లో

# నేటితో కుంభమేళా లాస్ట్..

- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు.. నో వెహికిల్ జోన్‌గా ప్రయాగ్‌రాజ్
- ఇప్పటివరకు 60 కోట్ల మందికి పైగా పుణ్య స్నానాలు
- ఆర్డర్ పెడితే ఇంటికే పుణ్యజలాలు

# టన్నెల్‌లో పరిస్థితి దారుణం

- అంతకంతకూ పెరుగుతున్న బురద, నీరు
- 40 మీటర్లు అత్యంత సమస్యాత్మకం
- టీబీఎం, కట్టర్ చుట్టూ భయానక పరిస్థితులు
- ఎస్ఎల్‌బీసీ సొరంగం చివరి వరకు వెళ్లగలిగిన ఆరో రెస్క్యూ బృందం
- కానరాని కార్మికుల జాడ..
- శిథిలాల కింద నలిగిపోయినట్టుగా బలపడిన అనుమానాలు
- ప్రమాద స్థలంలో 140 మీటర్ల మేర పేరుకుపోయిన శిథిలాలు
- ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్ల బృందాలతోనే తవ్వకాలు
- కార్మికులను కాపాడేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాం
- మంత్రులు భట్టి, ఉత్తమ్, కోమటిరెడ్డి, జూపల్లి ప్రెస్‌మీట్



*ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కనుగొనేందుకు రెస్క్యూ టీం చేపట్టిన ఆపరేషన్‌కు అక్కడి పరిస్థితులు అడ్డంకిగా మారాయి. ప్రమాదం జరగిన ప్రాంతంలో నీళ్లు ఉబికి వస్తుండటం, బురద ఎక్కువగా ఉండటం, విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో రెస్క్యూ టీంకు అత్యంత సమస్యాత్మకంగా మారింది. పైభాగంలో పెద్ద ఎత్తున జలరాశి ఉన్నదని, పై నుంచి సొరంగంలోకి వెళ్లే అవకాశం ఏమాత్రం లేదని, అక్కడ ముట్టుకుంటే కూలిపోయే ప్రమాదం ఉన్నదంటూ నేషనల్ జియోగ్రాఫిక్ సర్వే ఏజెన్సీ నివేదిక ఇచ్చింది. మరోవైపు సొరంగంలో లైనింగ్ లేని చోట డ్రిల్లింగ్ చేసిన ప్రదేశం కూడా ఏ క్షణమైనా మళ్లీ కూలవచ్చని అంచనా వేస్తున్నారు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య రెస్క్యూ టీంలు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్లలేకపోతున్నాయి. ప్రమాదం జరిగిన 14వ కిలోమీటర్‌కు 40 మీటర్ల ఇవతలే ఆగిపోతున్నాయి.*

..మిగతా 2 లో



# అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి

- సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ పాఠశాలల్లోనూ అమలు చేయాలి
- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం



# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే.. మేమే తేలుస్తాం

- సీఎం రేవంత్‌వి మాటలే.. చేతల్లేవ్
- అధిష్ఠానం వద్ద మార్కులు కొట్టేసేందుకే మోడీపై విమర్శలు
- అభివృద్ధిని అడ్డకుంటున్నామన్నది పచ్చి అబద్ధం
- సీఎంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మాట్లాడితే తాను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటానంటూ కామెంట్ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి..

..మిగతా 2 లో

# మాది భారత్.. కాంగ్రెస్‌ది పాక్ టీం

## ఇండియా గెలవాలంటే బీజేపీకి ఓటేయాలి


- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రేవంత్‌రాజీనామా చేస్తావా?
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్క నోటీసైనా ఇచ్చారా..?
- డ్రగ్స్, ఫార్ములా ఈ–రేస్ కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు
- దమ్ముంటే స్కామ్‌లపై సీబీఐ విచారణ కోరండి
- బీసీ కులగణనకు మేం వ్యతిరేకం కాదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

'బీజేపీ భారత జట్టు.. ఎంఐఎంతో అంటకాగే కాంగ్రెస్ పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటెయ్యాలి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటెయ్యాలి. బీసీ కులగణనకు మేం వ్యతిరేకం కాదు. కానీ అందులో ముస్లింలను చేర్చడాన్ని అంగీకరించం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటే. అందుకే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్లు, ఫార్ములా-ఈ రేసు కేసుల్లో అవినీతి జరిగిందని చెబుతున్నా.. సీఎం కనీసం వారికి నోటీసులైనా ఇచ్చే సాహసం చేయడం లేదు..'అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



..మిగతా 2 లో



# శివయ్య దర్శనానికి.. ఆలయాలు ముస్తాబు

..మిగతా 2 లో

- తరలిరానున్న లక్షలాది మంది భక్తులు
- విద్యుత్ దీపాలతో రాజన్న ఆలయం అలంకరణ

# గుజరాత్ టు హైదరాబాద్

- చిన్నపిల్లలను విక్రయిస్తున్న ముఠా
- ఆడపిల్లలు రూ.3 లక్షలు, మగ పిల్లలు రూ.5 లక్షలు
- పుట్టిన ఒకటి రెండు రోజుల్లోనే విక్రయాలు
- ముఠా సభ్యులతో పాటు పిల్లలను కొన్న వ్యక్తుల అరెస్ట్

3 లో



# ఒకే రోజు లక్ష రేషన్ కార్డులు

- మార్చి 1 పంపిణీకి సిద్ధం
- హైదరాబాద్, రంగారెడ్డి, పాలమూరు జిల్లాల్లో పంపిణీ
- మార్చి 8 తర్వాత మిగిలిన జిల్లాలకు
- ఏర్పాట్లు చేస్తున్న పౌరసరఫరాల అధికారులు
- పదేళ్ల తర్వాత నెరవేరనున్న పేదల కల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకున్న వాళ్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఆశావాహులు భారీ సంఖ్యలో ఉన్నారు. వివిధ మార్గాల్లో వారి నుంచి ప్రభుత్వం అప్లికేషన్లు తీసుకుంది. వారికి ఇప్పుడు కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి నుంచి కొత్తకార్డులు ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచిస్తోంది. కొత్త సంవత్సరానికి లబ్ధిదారులకు రేషన్ ఇవ్వాలని చూస్తున్న ప్రభుత్వం అంతకంటే ముందుగానే ఓ వేడుకలా ఈ పంపిణీ చేయాలని చూస్తోంది. దీనికి తగ్గ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతానికి కొన్ని జిల్లాల్లో మాత్రమే కార్డులు

..మిగతా 2 లో

# ప్రసన్న గెలుపు ప్రచారం ఉత్తదేనా?

## అదంతా 'పెయిడ్' బ్యాచ్ పుణ్యమేనట

- ప్రసన్న మాటలు నమ్మి మోసపోయామంటున్న బీసీ నాయకులు
- ప్రసన్న సభలకు ఓటర్లు రావడం లేదని వ్యాఖ్య
- ఆందోళనలో బీసీ మద్దతుదారులు
- ప్రసన్నకు కాకుండా నచ్చినోళ్లకు ఓటేయాలని బీసీ నేతల ప్రచారం

..మిగతా 2 లో

# మాది భారత్.. కాంగ్రెస్‌ది పాక్ టీం

తరువాయి భాగం

విమర్శించారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.

**ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ కోరండి..**

కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే అడ్వకేట్ జనరల్ ఒప్పుకోని విషయం నిజం కాదా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రభాకర్‌రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు విదేశాలకు పంపిస్తే.. మేం పట్టుకురావాలా? మేం లిక్కర్ కేసులో కవితను జైల్లో వేశాం. ట్యాపింగ్ కేసులో మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి. దోషులందరినీ అరెస్టు చేసి బొక్కలో వేస్తాం..'అని సంజయ్ అన్నారు.

**బీసీలకు మేం వ్యతిరేకం కాదు..**

దూదేకుల కులాలకు రిజర్వేషన్లను మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. కులగణనకు తాము వ్యతిరేకంకాదని, బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టంచేశారు. 12.5 శాతం ఉన్న ముస్లిం జనాభాలోని.. 8.8 శాతం మందిని బీసీ జాబితాలో కలుపుతామంటే అంగీకరించబోమన్నారు. తెలంగాణలో దూదేకుల కులాలకు ఎప్పట్నుంచో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, తాము ఏనాడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. బీసీల పొట్టకొట్టే అలాంటి బిల్లును కేంద్రం ఎందుకు ఆమోదించాలని నిలదీశారు.

**అభివృద్ధిలో కేంద్రం పాత్రపై చర్చకు సిద్ధమా..?**

'పేదరికం ఆధారంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇస్తుంది.. ఆదాయాన్ని బట్టి కాదు. యూపీఏ పదేళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలిస్తే, పదేళ్లలో మోదీ 17.19 కోట్ల కొలువులిచ్చారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం పాత్రపై చర్చకు సిద్ధమా అని సవాలు విసిరితే, తోకముడిచి పారిపోయారు. ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ సీఎం బీసీ సమాజాన్ని అవమానించాడు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షల కోట్లకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలి?..'అని కేంద్రమంత్రి ప్రశ్నించారు.

**ఓడితే రాజీనామాకు సిద్ధమా..?**

ఆరు గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే కాంగ్రెస్ పార్టీకే ఓటెయ్యాలని, సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీ అనుకుంటే తమకు మద్దతివ్వాలని సంజయ్ కోరారు. 'కాంగ్రెస్ పాలన బాగుందనుకుంటే మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుందామా? కాంగ్రెస్ ఓడిపోతే ముక్కు నేలకు రాసి సీఎం పదవి నుంచి తప్పుకుంటారా?..'అని నిలదీశారు. దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు.

# ఒకే రోజు లక్ష రేషన్ కార్డులు

తరువాయి భాగం

ఇవ్వబోతున్న తెలంగాణ ప్రభుత్వం మార్చి 1 నుంచి పంపిణీ ప్రక్రియ చేపట్టబోతోంది. ప్రస్తుతానికి ఎమ్మెల్సీ కోడ్ ఉన్నందున వాటిని మినహాయిస్తారు. మిగిలిన జిల్లాల్లో కార్డులను పంపిణీ చేస్తారు. ఈ లెక్కన హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మొదటి విడతలో మాత్రం రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజుల లక్ష కార్డులు ఇస్తారు. దీనికి సంబంధించిన వివరాలు కూడా అధికారులు సిద్ధం చేశారు. హైదరాబాద్ 285, వికారాబాద్ 22 వేలు, నాగర్‌కర్నూల్ 15 వేలు, నారాయణపేట 12 వేలు, వనపర్తి 6 వేలు, మహబూబ్‌నగర్ 13 వేలు, గద్వాల్ 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి 6 వేలు, రంగారెడ్డి 24 వేలు కార్డులు ప్రజలకు అందజేయనున్నారు.

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అంటే మార్చి 8 నుంచి మిగతా జిల్లాల్లో పంపిణీ చేస్తారు. పదేళ్లుగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు అందుకే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించింది. అందులో భాగంగా ప్రజాపాలన పేరుతో కొన్ని రోజులు దరఖాస్తులు తీసుకున్నారు. తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేసి కూడా దరఖాస్తులు తీసుకున్నారు. మొన్నీ మధ్య నిర్వహించిన కులగణన ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించారు. ఇన్నిసార్లు అవకాశాలు ఇచ్చినప్పటికీ ఇంకా మిగిలిన పోయిన వారికి మరో ఛాన్స్ ఇచ్చింది ప్రభుత్వం. మీసేవ కేంద్రాల ద్వారా కొత్త కార్డుల కోసం అప్లై చేసుకోవచ్చని చెప్పింది.

చాలా సార్లు దరఖాస్తులు తీసుకుంటున్న ప్రభుత్వాలు ఇంత వరకు కార్డులు మాత్రం మంజూరు చేయడం లేదు. అందుకే ఏ అవకాశాన్ని ప్రజలు వదులుకోవడం లేదు. చేసిన వాళ్లే మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేస్తున్నారు. అందుకే పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. పంపిణీ చేసిన తర్వాత ఇంకా అర్హులు ఉన్నట్టు అనిపిస్తే మరోసారి దరఖాస్తులు తీసుకోనుంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూట్నీ చేసి వారిలో అర్హులకు కార్డులు ఇవ్వనుంది. ఇలా దీన్ని ఓ నిరంతర ప్రక్రియలా చేపడతామని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది.

కీలకమైన ఆధార్ కార్డు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలకు, ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు రేషన్ కార్డే ఆధారం. అందుకే ప్రజలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తుంటారు. ఎప్పుడు ఇస్తుందా అని పోటీ పడీ మరీ అప్లై చేస్తుంటారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తే.. మేమే తేలుస్తాం

తరువాయి భాగం

ఏ విషయంలో అడ్డుకున్నానో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను మళ్లిస్తూ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతోందని అన్నారు. నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తే.. రేషన్ కార్డులపై కేంద్రం అనవాళ్లు లేకుండా చేసిందని ఫైర్ అయ్యారు.

పీఎంఏవై పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తే.. అవి ఇందిరమ్మ ఇళ్లని అందుకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తుందంటూ కాంగ్రెస్ పెద్దలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. మాట్లాడితే తాను తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నానంటూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని.. తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇప్పటి వరకు కేటాయించిన నిధులపై చర్చకు సిద్ధమా అని సీఎంను ప్రశ్నించారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి మధ్య లోపాయకారి ఒప్పందం జరిగిందని.. ఆ రెండు పార్టీలు ఒకే తాను ముక్కలంటూ కామెంట్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తమ పార్టీయే ముందంజలో ఉందని తెలిపారు. ఇటీవల రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఒక్కశాతం ఓటర్లు కూడా లేరని అన్నారు. సీఎంవి మాటలే తప్ప.. పనులు లేవని, కాంగ్రెస్ కథ కంచికేనని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు.

**కేసులు సీబీఐకి అప్పగించాలి..**

తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిందితులను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. కేసును సీబీఐకి అప్పగిస్తే.. తామే తేలుస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వద్ద మార్కులు వేయించుకోవడానికి కేంద్ర మంత్రులను, మోడీని తిడుతున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేస్తే తామెందుకు అడ్డుకుంటామని ప్రశ్నించారు.

## అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. విద్యార్థులకు తెలుగు భాషను తప్పనిసరి చేస్తూ తీసుకొచ్చిన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది. అన్ని బోర్డుల స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి మొదలు 10వ తరగతి వరకు తెలుగును ఒక సబ్జెక్టుగా బోధించాలని ఆదేశించింది. విద్యార్థులకు తెలుగు భాషపై పరీక్షలను కూడా నిర్వహించాలని తెలిపింది. విద్యార్థులు తెలుగు భాషను అభ్యసించేలా చర్య లు తీసుకోవాలని పాఠశాలలను ఆదేశించింది. ఈ విషయంలో విద్యాశాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించింది. విద్యార్థులకు సరళమైన విధానంలో బోధించడం, వారిలో అభిరుచిని పెంపొందించడానికి వీలు గా 9, 10 తరగతుల పాఠ్యాంశంగా 'వెన్నెల' అనే తెలుగు వాచకం పుస్తకాన్ని తీసుకొచ్చింది. దీనివినియోగానికి సంబంధించి పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి డా.యోగితా రాణా మంగళవారం మెమో జారీ చేశారు. ఈ పుస్తకం ఆధారంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ బోర్డుల యాజమాన్యాలు 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఇక మిగిలింది గెలుపే..!!

- ప్రచారంలో క్రమంగా గ్రాఫ్ పెంచుకున్న మల్క కొమరయ్య
- సామాన్యుడివైపు తిరిగి చూసేలా ఆకర్షించిన అభ్యర్థి
- మాటలతో కాదు నాకు చేతలే ముఖ్యమని చాటిచెప్పాడు
- సమస్యలపైనే ఫోకస్ పెట్టడంతో భారీగా లభించిన మద్దతు




కరీంనగర్, విశాలభారతి :

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. గత కొన్ని రోజులుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఓటర్ల వద్దకు వెళ్లి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో గతానికంటే భిన్నంగా స్పందించిన ఓటర్లు తమ సమస్యలను గుర్తెరిగి, నమ్మకం కుదిరిన వారికి మద్దతు పలికేందుకు సిద్ధమయ్యారు. రేపు బ్యాలెట్ బాక్స్‌లో వారి నిర్ణయం నిక్షిప్తం కానుండగా.. గడిచిన రోజులను గమనిస్తే ఓ సామాన్యుడి గెలుపు నల్లేరు మీద నడకేనన్నట్టు తెలుస్తోంది. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వ్యక్తిపై అబాండాలు మోపేందుకు ప్రత్యర్థులు వేసిన ఎత్తులను చిత్తు చేస్తూ.. అందరి చూపు తనవైపు తిప్పుకున్నాడు. ఒక్క అవకాశం ఇచ్చి చూడండి మీ సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సవినయంగా విన్నవించిన ఆ సామాన్యుడే మల్క కొమరయ్య..! కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయానికి సానుకూల పవనాలు వీస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలోనూ విషయం స్పష్టమైంది. నింగిలోకి వెళ్లే రాకెట్ నిప్పులు చిమ్ముతూ మొదలైనట్టు.. ప్రశాంతంగా ప్రారంభించిన ప్రచారపర్వాన్ని రోజురోజుకూ పదునెక్కించారు. ప్రత్యర్థులకు ముచ్చమటలు పట్టించారు. చిరు మందహాసంతో తనదైన శైలిలో ఓటర్లను కలిసిన ఆయన.. తన బలగాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకోగలిగారు. అన్ని జిల్లాల్లో తన మార్కును చూపించారు. ఈ క్రమంలో కార్పొరేట్ వ్యక్తిగా ముద్ర వేసేందుకు అగ్రకులాల ప్రత్యర్థులు ప్రయత్నించిన వాటిని అంతే సమర్థంగా తిప్పికొట్టారు. తనకు మాట్లాడరాదని మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు ఎత్తులు వేసినా వాటిని సానుకూలంగా స్వీకరించారు. మాటలతో కాదు.. చేతులతోనే తనకు పని అంటూ నొక్కిచెప్పారు. అందుకే ఏ జిల్లాకు వెళ్లినా, ఏ ప్రాంతానికి వెళ్లిన ఆయనకు అనూహ్యస్పందన లభించింది. ఆత్మీయ పలకరింపులు ఎదురయ్యాయి.

**అన్నివైపులా పెరిగిన మద్దతు**

బీసీ బిడ్డగా ఎమ్మెల్సీ బరిలోకి దిగిన కొమరయ్యకు ముందునుంచి సానుకూల మద్దతు లభించింది. తెలంగాణ వ్యాప్తంగా బీసీవాదం బలంగా వినిపిస్తుండడం కూడా ఆయనకు తోడ్పడింది. పలు బీసీ సంఘాలు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రోజురోజుకు ఆయనకు మద్దతు ప్రకటించాయి. బిజెపి పార్టీ అనుబంధ సంఘాలు కూడా ఆయనకు సపోర్ట్ చేశాయి. ఈ నేపథ్యంలో ఆయన వెళ్లిన ప్రతిచోట ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి అప్పుడు స్పందన లభించింది. ప్రచారంలో సరికొత్త ప్రణాళికలు, సమస్యలపై సంపూర్ణ అవగాహనతో వెళ్లడంలో కొమరయ్య సఫలీకృతులయ్యారు. వేలాదిమంది కార్యకర్తలు కూడా ప్రచారంలో దూసుకెళ్లారు. అందుకే కొద్ది రోజుల వ్యవధిలోనే కమరయ్య అందరి దృష్టిని ఆకర్షించడంలో విజయవంతమయ్యారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# టన్నెల్‌లో పరిస్థితి దారుణం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన 8 మంది కార్మికులు, ఉద్యోగుల క్షేమంపై ఆశలు ఆవిరవుతున్నాయి. ఆరో ప్రయత్నంలో భాగంగా మంగళవారం సొరంగంలోకి వెళ్లిన ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లతో కూడిన రెస్క్యూ బృందం ఎట్టకేలకు సొరంగం చివరివరకు చేరుకుని ప్రమాద స్థలంలో విస్తృతంగా గాలించింది. పైకప్పు కూలడంతో పెద్ద మొత్తంలో కిందపడిన బండ రాళ్లు, కంకరతో నిండిపోయిన ఆ ప్రాంతంలో ఎక్కడా కార్మికుల ఉనికి కనిపించలేదు. ఈ బృందం పూర్తిగా ప్రమాద స్థలానికి చేరుకుని లోపలి నుంచి ల్యాండ్‌లైన్ ఫోన్ ద్వారా బయటకి ఈ సమాచారం అందించగానే కార్మికుల క్షేమంపై అధికారులందరూ దాదాపుగా ఆశలు వదులుకున్నారు. టన్నుల కొద్దీ బండరాళ్లు, కంకర, మట్టి, యంత్రాల తుక్కు కిందే కార్మికులు నలిగిపోయి ఉంటారనే అనుమానాలు మరింతగా బలపడ్డాయి.

మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఆరో రెస్క్యూ బృందం సొరంగంలో ప్రవేశించింది. ర్యాట్ హోల్ మైనింగ్ టీం ప్రత్యేకంగా తమకు కావాల్సిన వస్తువులను సేకరించి, వెల్డింగ్ చేయించుకుని టన్నెల్‌లోకి తీసుకెళ్లింది. టన్నెల్‌లో బురద దాటేందుకు వీలుగా, టన్నెల్ సైడ్ గోడలకు రాడ్లు కొడుతూ ప్రత్యేక దారి నిర్మాణానికి కావాల్సిన సామగ్రిని వెంటబెట్టుకుని వెళ్లింది. గంటన్నర ప్రయాణించి మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో సొరంగం చివరి అంచువరకు వెళ్లిన ఆరో బృందం గాలింపులు నిర్వహించింది. సొరంగం చివరన ప్రమాద స్థలానికి చేరుకున్న తొలి రెస్క్యూ బృందం ఇదే కావడం గమనార్హం. ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లు, స్నైఫర్ డాగ్స్, డ్రోన్ ఆపరేటర్లు, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) నిపుణులతో సహా మొత్తం 35 మంది బృందంలో ఉండగా, సొరంగం చివరికి 11 మంది ర్యాట్ హోల్ మైనర్లతో పాటు నలుగురు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమే చేరుకుని గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాద స్థలంలో 15-18 మీటర్ల ఎత్తులో 140 మీటర్ల మేర శిథిలాలు పేరుకుపోయాయి. అక్కడి పరిస్థితిని రెస్క్యూ టీం సభ్యులు వీడియో తీశారు. 'ఇక్కడ చాలా ప్రమాదకరంగా ఉంది.. పైకప్పునకు క్రాక్ వచ్చింది. కూలిపోయే ప్రమాదం ఉంది. ఇక్కడి నుంచి వెంటనే వెనక్కి వెళ్దాం పదండి..' అంటూ రెస్క్యూ టీం సభ్యులు వీడియోలో మాట్లాడారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఈ బృందం తిరిగి బయటకు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సొరంగంలోకి వెళ్లిన ఐదో రెస్క్యూ బృందం ప్రమాద స్థలానికి 40 మీటర్ల సమీపం వరకే వెళ్లగలిగింది. ఏడో ప్రయత్నంలో భాగంగా బుధవారం ఉదయం మళ్లీ ఎన్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్లతో కూడిన బృందం సొరంగంలోకి వెళ్లనుంది. ప్రమాద స్థలంలో పెద్ద మొత్తంలో పేరుకుపోయిన తుక్కును గ్యాస్ కట్టర్లతో కట్ చేయడంతో పాటు కంకర, బండ రాళ్లు, మట్టిని తొలగించే ఆపరేషన్‌ను ప్రారంభించనుంది.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
26.02.25
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## శివయ్య దర్శనానికి.. ఆలయాలు ముస్తాబు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:మహాశివరాత్రి పర్వదినాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పలు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. నేడు(బుధవారం) శివరాత్రి సందర్భంగా నూతన కళను సంతరించుకున్నాయి. భారీ సెట్టింగ్స్‌తో ఆలయాల్లో ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతున్నాయి . శ్రీశైలం క్షేత్రం జనంతో కిక్కిరిసిపోయింది. హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి క్షేత్రంలో 27వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర జరగనుంది. జాతర కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. సుమారు 5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం, భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు.



# గుజరాత్ టు హైదరాబాద్

- చిన్నపిల్లలను విక్రయిస్తున్న ముఠా
- ఆడపిల్లలు రూ.3 లక్షలు, మగ పిల్లలు రూ.5 లక్షలు
- పుట్టిన ఒకటి రెండు రోజుల్లోనే విక్రయాలు
- ముఠా సభ్యులతో పాటు పిల్లలను కొన్న వ్యక్తుల అరెస్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాదేది బిజినెస్‌కు అనర్హం అన్నట్లు.. అడ్డదారుల్లో సంపాదించాలనుకున్నవారు ఏదైనా చేసి డబ్బులు కూడబెట్టేందుకు వెనుకాడడటం లేదు. తాజాగా చిన్నారులను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న రెండు ముఠాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. చైతన్యపురి ఠాణా పరిధిలో చిన్నారులను విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు గుజరాత్ నుంచి పిల్లలను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో మల్కాజ్‌గిరి ఎస్‌వోటీ పోలీసుల సాయంతో చైతన్యపురి పోలీసులు నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా నలుగురు చిన్నారులను రక్షించడంతో పాటు 11 మంది నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిందితులు గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఓటీ పోలీసులు రంగంలోకి దిగి నలుగురు చిన్నారులు రక్షించి, 11 మందిని అరెస్ట్ చేశారు. నిందితులు కోలాక కృష్ణవేణి, దీప్తి, గౌతం సావిత్రి దేవి, శ్రవణ్‌కుమార్, ఆమ్ గోత్ శారదా, సంపత్‌కుమార్‌గా గుర్తించారు. పిల్లల్ని కొనుగోలు చేసిన నాగ వెంకట పవన్ భగవాన్, రమా శ్రావణి, వినయ్ కుమార్, స్వాతి, రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 11 ఫోన్లు, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరు రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్నారులను విక్రయించినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. అహ్మదాబాద్‌కు చెందిన సునీత సుమన్, సావిత్రి దేవి అక్కడి నుంచి పసి పిల్లలను రైల్లో తీసుకొచ్చి మీకు అప్పగిస్తారని చెప్పారు. దీంతో ఈ ఏడాది జనవరి 28 నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు ఇద్దరు ఆడ, ఇద్దరు మగ పసి పిల్లలను వందన పంపించింది. ఈ పసి కందులను కృష్ణవేణి తన గ్యాంగ్ సభ్యులైన దీప్తి, సంపత్‌కుమార్‌లతో కలిసి ఏపీ, తెలంగాణలో నలుగురు పసికందులను విక్రయించారు. ఇందులో శారద, ఉమారాణి, జయశ్రీ, శ్రాణ్, సోని, కీర్తిలు మధ్యవర్తులుగా వ్యవహరించి ఆడ బిడ్డను రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలు, మగ శిశువును రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పిల్లలు కావాల్సిన వారికి విక్రయించారు. అహ్మదాబాద్ నుంచి పుట్టిన ఒకటి రెండు రోజుల్లోనే పిల్లలను తీసుకొని ట్రైన్‌లో హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని సీపీ సుధీర్‌బాబు తెలిపారు. పిల్లలకు సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లను కూడా ఈ ముఠా తయారు చేస్తోందన్నారు. చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు. అలాకాకుండా అక్రమ మార్గంలో పిల్లలను కొనుగోలు చేస్తే చట్టవిరుద్ధమని, కొనుగోలు చేసిన వారు కూడా నేరస్తులే అవుతారని చెప్పారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి వందన కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు.

# 5 లక్షల కొత్త జాబ్స్

తరువాయి భాగం

చేస్తున్నామని చెప్పారు. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. తద్వారా విభిన్న రంగాల్లో సుమారు 50 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో గత ఏడాది 150కి పైగా ప్రాజెక్టుల్లో రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సాధించామని వివరించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ప్రారంభమైన రెండురోజుల 'బయో ఆసియా 2025' సదస్సును సీఎం ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకుచెందిన ప్రముఖ అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా.. త్వరలో తెలంగాణలో 'లైఫ్ సైన్సెస్ పాలసీ'ని తీసుకురానున్నట్టు ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మరింత సులభతరమైన విధానం రూపకల్పన, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామన్నారు. బయో ఏషియా సదస్సు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మార్చిందని పేర్కొన్నారు. ఫార్మా, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో గడిచిన 25 ఏళ్లుగా హైదరాబాద్‌ను ఒక పవర్ హౌజ్‌గా నిలబెట్టిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. బయో సైన్సెస్‌లో పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న దార్శనికతతో ప్రభుత్వం ముందు నుంచి పనిచేస్తోందన్నారు.

**లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్**

'ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా గ్రీన్ ఫార్మాసిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే దిగ్గజ ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. జర్మన్ కంపెనీ మిల్టెనీ బయోటెక్ జీనోమ్ వ్యాలీలో సెల్, జీన్ థెరపీని ప్రారంభించింది. కొత్తగా 4 బహుళ జాతి లైఫ్ సైన్సెస్ కంపెనీలు కూడా తెలంగాణలో అడుగు పెడుతున్నాయి. గడిచిన 25 ఏళ్లలో ఫార్మా, తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ రంగాల్లో వపర్‌హౌస్‌గా హైదరాబాద్ ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలో పేరొందిన అనేక ఫార్మా, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి. పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తూ శాస్త్ర, సాంకేతిక నిపుణులను తయారు చేయడంతో పాటు జీనోమ్ వ్యాలీ ఏర్పాటు చేసుకున్నాం. ఏటా జరిగే బయో ఆసియా సదస్సులు హైదరాబాద్‌ను ప్రపంచ లైఫ్‌సైన్సెస్ రాజధానిగా నిలబెట్టాయి. ఆరోగ్య రక్షణ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటుం ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా 'బయో ఆసియా' దేశ విదేశాలను ఆకర్షిస్తోంది..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఫ్యూచర్, ఏఐ సిటీల్లో భారీ ప్రాజెక్టులు**

'రాబోయే పదేళ్లలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో సేవల రంగాన్ని ప్రోత్సహిస్తూ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీలో అనేక భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలోనే ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకంతో హైదరాబాద్ ఈవీ రాజధానిగా అవతరించింది. ఆర్టీసీలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెడుతున్నాం. ఔటర్, ట్రిపుల్ ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. 'చైనా ప్లస్ వన్' అవసరాలు తీర్చే కేంద్రంగా అభివృద్ధి చేసి ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తాం. తెలంగాణలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని 'సీపోర్టు'తో రైలు, రోడ్డు మార్గాల ద్వారా అనుసంధానిస్తాం. తెలంగాణను బయో సైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా అభివృద్ధి చేస్తాం..'

# ప్రసన్న గెలుపు ప్రచారం ఉత్తదేనా?



- అదంతా 'పెయిడ్' బ్యాచ్ పుణ్యమేనట
- ప్రసన్న మాటలు నమ్మి మోసపోయామంటున్న బీసీ నాయకులు
- ప్రసన్న సభలకు ఓటర్లు రావడం లేదని వ్యాఖ్య
- ఆందోళనలో బీసీ మద్దతుదారులు
- ప్రసన్నకు కాకుండా నచ్చినోళ్లకు ఓటేయాలని బీసీ నేతల ప్రచారం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరిక్రిష్ణ తన ఎన్నికల ప్రచారంలో బీసీ నినాదంతోనే ముందుకెళ్లారు. "ఇగ బీసీ వాదం గెలుస్తుంది. ఐక్యత పెరుగుతుంది" అని అనుకున్న బీసీ సంఘాల నాయకులు, అభిమానులు అసలు విషయం తెలిసి ముక్కున వేలేసుకున్నారట. అదేమిటంటే ప్రసన్న గెలుస్తున్నాడనే ప్రచారమంతా ఒట్టిదేనట. అట్లా ప్రచారం చేయాలంటూ ప్రసన్న హరిక్రిష్ణే కొంత మందికి డబ్బులిచ్చి పంపారట. ఈ పెయిడ్ బ్యాచులన్నీ ఆయా జిల్లాల్లో తిష్టవేసి షాపులు, హోటళ్లు, టీ కొట్లతో పాటు జనసమూహం ఉన్న ప్రదేశాలకు వెళ్లి హరిక్రిష్ణే గెలుస్తాడట కదా? అంటూ చర్చను మొదలుపెట్టి బీసీ నినాదాన్ని తెరపైకి తెస్తున్నారట. ఆఖరుకు కొన్ని పత్రికలకు కూడా "ప్రసన్నకే గెలుపు అవకాశాలున్నాయి. బీసీలంతా ఆయనకే ఓటేయబోతున్నారని" వార్తలు రాయాలంటూ డబ్బులు కూడా ముట్టజెప్పారట. ఈ విషయం తెలుసుకున్న ప్రసన్న హరిక్రిష్ణ మద్దతుదారులు, బీసీ సంఘాల నాయకులు క్షేత్రస్థాయిలోకి వెళ్లడంతో ఖంగుతిన్నారట.

**సభలకు రాని ఓటర్లు..**

చివరకు అత్తాపత్తాలేని సర్వే సంస్థల పేరుతో ప్రసన్నకే గెలుపు అవకాశాలున్నాయని రిపోర్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారట. ఈ ఎమ్మెల్సీ ప్రచారంలో ఊహించుకున్నదంతా గాలివాటమేనని హరిక్రిష్ణ పాల్గొన్న సభల్లోనే తేలిపోవడంతో షాకైపోతున్నారట. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో హరిక్రిష్ణ నిర్వహించిన సభలకు ఓటర్లు పెద్దగా రానే లేదు. సభలకు అరకొర సంఖ్యలో వచ్చిన వారంతా హరిక్రిష్ణ నియమించుకున్న పెయిడ్ బ్యాచ్ అని తెలిసిపోవడంతో బీసీ జపం చేసిన నాయకులు ఖంగుతింటున్నారు. "అరే... ఇన్నాళ్లు బయట ఎక్కడ చూసినా బీఎస్పీ అభ్యర్థి గెలుస్తున్నాడని భలే టాక్ వినపడింది. ఎవరిని కదిలించినా అవునట. గెలుస్తాడట అనే మాటే వినిపించింది. కానీ ఏ సభకు వెళ్లినా, సమావేశానికి వెళ్లినా పరిస్థితి అందుకు భిన్నంగా కన్పిస్తోంది. ఇదేంది" అని అంతర్మథనంలో పడ్డారట. ముఖ్యంగా తన సొంత జిల్లా అయిన ఉమ్మడి కరీంనగర్‌లో రెండ్రోజుల క్రితం సర్కస్ గ్రౌండ్ లో నిర్వహించిన 'పట్టభద్రుల సింహ గర్జన" సభకు అయినా జనం వస్తారని ఆశించి వెళితే... అక్కడికి వెళ్లిన బీసీ నాయకులు, మద్దతుదారులు విస్తపోయారట. కనీసం 300 మందికి మించి సభకు రాకపోవడం, సింహ గర్జనలో సింహభాగం ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయట. అందులోనూ 90 శాతం మంది ఓటర్లు కాని వారే ఉండటంతో "ఇన్నాళ్లు మనం భ్రమలోనే ఉన్నామా? వాళ్ల మాటలు వీళ్ల మాటలు విని మోసపోయమా?"అని వాపోతున్నారట. సర్కస్‌గ్రౌండ్ లో జరిగిన సమావేశం కూడా సర్కస్ ను తలపించేలా ఉందే తప్ప పట్టభద్రులు ఆలోచించేలా లేదని చర్చించుకున్నారట. కనీసం 300 మంది కూడా ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశానికి రాకపోవడంతో బీసీ బీసీ అభ్యర్థి అని చెపుకున్న నేత బలం ఇదేనా అని ముక్కున వేలేసుకునే పరిస్థితి అక్కడికి వచ్చిన వారికి తప్పలేదట.

**సర్వేలతో గాయబ్..**

లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు చేసి ప్రచారంలో కనికట్టు చేశారనేది ఇక్కడి సభ ద్వారా అందరికీ అర్థమైంది. ముఖ్యంగా ఆ అభ్యర్థి ప్రచారాన్ని తారస్థాయికి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా, సర్వేలు కీలక పాత్ర పోషించాయట. ఇదంతా గడిచిన 7 నెలలుగా ప్రణాళిక ప్రకారంగా బోగస్ ప్రచారానికి తెరతీశారనేది స్పష్టంగా అర్థమవుతుంది. పెయిడ్ ఆర్టిస్టలను రంగంలోకి దింపి ఈ తతంగాన్ని కానిచ్చారట.

# కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు.. బీఆర్ఎస్‌పై నమ్మకం లేదు

- ఆ రెండు పార్టీల పనైపోయింది
- ఈసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ప్రజలు రెడీ
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు మనదే
- సీఎం రేవంత్ రెడ్డికి దమ్ము లేదు..
- రాజకీయాలు పూలబాట కాదు ముళ్లబాట
- ఎంపీ ఈటల సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాలతో ఆ పార్టీకి భవిష్యత్తు లేకుండా పోయిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో నిర్వహించిన గ్రాడ్యుయేట్స్ సమావేశంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలన చూశారని...ఆ రెండు పార్టీలపై నమ్మకం పోయిందని.. ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు డిసైడ్ అయ్యారని ఈటల పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలన పిదప కాంగ్రెస్ పాలనతో తమ పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలన మీద మాట్లాడుతున్న పార్టీ బీజేపీ ఒక్కటేనని..ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి.. రేవంత్ రెడ్డికి దమ్ము లేదని..కాంగ్రెస్ పార్టీకి ముఖం లేదని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలుగా పనిచేస్తున్నప్పుడు ప్రజాజీవితంలో అనేక బాధలుంటాయని.. అన్నింటిని దిగమింగుకొని అధిగమించిన వాడే ధీరుడన్నారు. సమస్య వస్తే పారిపోయేవాడు లీడర్ కాదని.. రాజకీయాలు పూలబాట కాదు ముళ్లబాట అని ఈటల వ్యాఖ్యానించారు. నేను 365 రోజులు 24 గంటలు పనిచేసే వాడినని... నాకు సెలవలు లేవని.. జ్వరం వచ్చిందని పడుకున్న సందర్భాలు లేవని ఈటల గుర్తు చేసుకున్నారు.

**మళ్లీ పాత రోజులు వస్తాయి..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలో ఏం జరిగిందో నా కంటే మీకే బాగ తెలుసు. గతంలో నియోజకవర్గంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చినా ఆదుకున్నాం. కానీ ఇప్పుడు కుటుంబాలను కాపాడుకునే వ్యవస్థకు విఘాతం కలిగిందని ఆయా కుటుంబ సభ్యులే ఆవేదనతో నాకు ఫోన్ చేస్తున్నారు. కన్నీళ్లకు కరిగిపోయారో, మోసానికి కరిగిపోయారో.. అయిందేదో అయిపోయింది. మళ్లీ పాత రోజులు వస్తాయనే నమ్మకం నాకు ఉంది. ఇక్కడి ప్రజలతో అనుబంధం ఉంది. కార్యకర్తలు, నాయకులు ఎవరు అధైర్యపడవద్దు. సర్పంచ్ ఎన్నికలప్పుడు తప్పకుండా ఇక్కడికి వస్తా. నా ముందున్న ప్రథమ కర్తవ్యం వార్డు మెంబర్ నుంచి గ్రామ సమర్పంచ్ వరకు, ఎంపీటీసీ నుంచి ఎంపీపీ వరకు, జడ్పీటీసీ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు అన్ని స్థానిక సంస్థల్లో అందరిని గెలిపించుకునే భాధ్యత నాది అన్నారు. నా 20 ఏళ్ల హుజూరాబాద్ రాజకీయ చరిత్రలో నా ఎన్నికలప్పుడు గెలవాలని ఎలా పోరాటం చేస్తానో వార్డు మెంబర్ గెలవాలని కూడా అంతే పోరాటం చేస్తానని ఈ విషయం అందరికీ తెలుసన్నారు.

# నేటితో కుంభమేళా లాస్ట్..

- పెద్ద ఎత్తున తరలిరానున్న భక్తులు
- నో వెహికిల్ జోన్‌గా ప్రయాగ్‌రాజ్
- ఇప్పటివరకు 60 కోట్ల మందికి పైగా పుణ్య స్నానాలు
- ఆర్డర్ పెడితే ఇంటికే పుణ్యజలాలు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతోన్న మహా కుంభమేళా మరికొన్ని గంటల్లో ముగియనుంది. 144 ఏళ్లకు ఒక్క సారి వచ్చే ఈ మహాకుంభ మేళ.. ఫిబ్రవరి 26వ తేదీ శివరాత్రి రోజు ముగియనుంది. మహాకుంభ మేళ చివరి రోజు కావడంతోపాటు అదే రోజు శివరాత్రి పర్వదినం కూడా కావడంతో.. గంగా స్నానానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశముంది. యాత్రికులు రాకపోకలు సజావుగా సాగేందుకు ఉన్నతాధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఇక ప్రయాగ్ రాజ్‌లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు అమలు చేయనున్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కుంభమేళ ముగియనున్న నేపథ్యంలో బుధవారం భారీ ఎత్తున కార్యక్రమాలు జరగనున్నాయి. అయితే త్రివేణీ సంగమంలో ఇప్పటి వరకు 60 కోట్ల మందికిపైగా పుణ్యస్నానం ఆచరించారు. దేశ విదేశాల నుంచి ఈ కుంభమేళకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. ప్రధాని మోదీతో సహా రాజకీయ, సినీ, క్రీడాలతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పుణ్య స్నానం ఆచరించారు

**ఆన్‌లైన్‌లో పుణ్య జలాలు..**

దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు వస్తున్నారు. అయితే చాలా మంది వెళ్లగలిగినా.. మరికొంత మంది మాత్రం కుంభమేళాకు వెళ్లలేకపోయారు. మనసంతా వెళ్లాలని ఉన్నా.. ఆర్థిక సమస్యల వల్లో, పనుల వదులుకోలేకో,ఉద్యోగం చేసే వాళ్లకు సెలవులు దొరకకనో చిన్న పిల్లలు, వృద్ధులను ఇంట్లో వదిలి వెళ్లడం ఇష్టం లేకనో అనేక మంది దూరంగానే ఉండిపోయారు. అలాంటి వాళ్లంతా బాధ పడాల్సిన అవసరం లేదని.. ఒక్కసారి ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టేస్తే మేమే మీ ఇంటికొచ్చి పుణ్య జనాలు అందజేస్తామంటున్నాయి పలు ఆన్‌లైన్ స్టోర్లు. అవునండి. నిజంగానే పలు ఆన్ లైన్ స్టోర్లు కుంభమేళా పుణ్య జలాలను డబ్బులకు విక్రయిస్తున్నాయి. ఫ్లిప్ కార్ట్, అమెజాన్, బిగ్ బాస్కెట్, జెప్టోలో.. నిజమైన త్రివేణీ సంగమ జలాలను అమ్ముతున్నట్లు చెప్పుకునే అనేక బ్రాండ్లు ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఫిబ్రవరి 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 100 ఎం.ఎల్ నీళ్లకు 118 రూపాయల నుంచి ధరలు ప్రారంభం అయ్యాయి. 299, 314, 400 వరకూ చూపిస్తున్నాయి. ప్రముఖ ఆన్‌లైన్ స్టోర్ అయిన అమెజాన్ వెబ్‌సైట్, యాప్‌లో కుంభమేళా పుణ్య జలాల ధర 249 రూపాయల నుంచి ప్రారంభం అయింది. బిగ్ బాస్కెట్ స్టోర్ ద్వారా స్వాతి బ్రాండ్ పుణ్య జలాలు 100 ఎం.ఎల్ కు రూ.100 రూపాయలు. కానీ పిన్‌కోడ్ల ఎంపికపై ఒక్క రూపాయికి మాత్రమే అందిస్తోంది. జెప్టోలో కుంభమేళా సంగం జల్ ఎంపిక చేయబడిన పిన్‌కోడ్లలో 100 ఎం.ఎల్ బాటిల్ ను 55 రూపాయలకు మాత్రమే అందిస్తోంది. బ్లింకిట్‌లో అయితే త్రివేణీ సంగమం పుణ్య జలాల 100 ఎం.ఎల్ సీసాను కేవలం 69 రూపాయలకే అందిస్తోంది. అంతేకాకుండా 10 నిమిషాల్లోనే డెలివరీ చేస్తామని కూడా వివరిస్తోంది.

## నర్సరీ పనులు సక్రమంగా నిర్వహించాలి

గరిడేపల్లి, విశాలభారతి: మండల కేంద్రంలోని నర్సరీని ఎంపీడీవో సరోజ మంగళవారం తనిఖీ చేశారు. నర్సరీలోని మొక్కల ఎదుగుదలను చూస్తూ, ఎప్పటికప్పుడు కలుపు తీస్తూ, షైన్ నెట్ సక్రమంగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల కు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీలలో ప్రజలకు అవసరమైన మొక్కలను ఇప్పటి నుండే పెంచుతు, ఉపాధి సిబ్బంది సక్రమంగా నిర్వహించాలన్నారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కలను పెంచాలన్నారు ఎప్పటికప్పుడు కలుపులు తీస్తూ నీటిని అందించాలన్నారునర్సరీ లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గరిడేపల్లి గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీవో రాయి కింది సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత వాచర్ కానుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.





# త్వరలో బీసీ హాస్టల్స్ ను సందర్శిస్తా

- మధుయాష్కీ.
- మధుయాష్కీ గౌడ్ ని కలిసిన బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు
- కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నాం
- బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కు ఫోన్ చేసిన మధుయాష్కి.. వెంటనే పరిష్కరించాలని సూచన

**ఎల్ బి నగర్, విశాలభారతి:**

వనస్థలిపురం సుష్మ వద్ద ఉన్న బీసీ సంక్షేమ కళాశాల హాస్టల్ విద్యార్థులు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ ని కలిశారు. హాస్టల్లో వారు ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. సుమారు 300 మంది విద్యార్థులం ఉంటున్నామని, హాస్టల్ లో కనీస సదుపాయాలు లేవన్నారు. ఒకే గదిలో 40 మందికి పైగా నిద్రిస్తున్నామ ని.. హాస్టల్ కు ఫ్యాన్లు, కిటికీలు కూడా సరిగా లేవన్నారు. మూత్రశాలలు కూడా సరిగా లేవన్నారు. పాతబడిన భవనంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. భోజనం సరిగా ఉండటం లేదని, కళాశాలకు ఉదయా న్నే వెళ్తామని ఆ లోపు భోజనం రెడీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్య లను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని వివరించారు. వెంటనే స్పందించిన మధుయాష్కీ.. వార్డెన్ తో పాటు జిల్లా బీసీ సంక్షేమ హాస్టల్స్ డిప్యూటీ డైరెక్టర్ బానోతు కేశురాంతో మాట్లాడారు. విద్యార్థులకు కనీస సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఫ్యాన్లు కిటికీలు బాత్రూంలో సరిగా లేని కారణంగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. వెంటనే ఆయా హాస్టలను సందర్శించి సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. స్పందించిన అధికారి హాస్ట ల్స్ ను సందర్శించి సమస్యలు పరిష్కరిస్తాన ని పేర్కొన్నారు. కాగా, హాస్టల్లో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మధుయాష్కీ పేర్కొన్నారు. తాను కూడా హాస్టల్స్ ను సంద ర్శించి సమస్యలు పరిశీలించి.. ప్రభుత్వపరం గా, ప్రైవేటు వ్యక్తుల సహకారంతోనూ హాస్ట ల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జి క్యూటివ్ నెంబర్ దాము మహేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- మాట ప్రకారం 56 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణునాథ్, నీలం మధు ముదిరాజ్
- నర్సాపూర్ లో మీడియా సమావేశం

**పటాన్ చెరు(నర్సాపూర్)విశాలభారతి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమా నికి కృషి చేస్తూ పాలన కొనసాగిస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మం గళవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అవుల రాజి రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మీడియా సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణు నాథ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డితో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ పీసీ విష్ణునాథ్, నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో 56 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగలను భర్తీ చేశారని కొనియాడారు. దానికి తోడు తన నాయక త్వ పటిమతో తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చారని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ హాయంలో వచ్చిన రూ. రెండు లక్షల కోట్ల పెట్టుబడులతో వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దోరుకుతాయన్నారు. యువత కోసం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ కు కాంగ్రెస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా నిలబడాలని కోరారు. ఈ నెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్‌పై తిరుగుబాటు తప్పదు

- ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను సవరించాల్సిందే
- సీపీఎం, ప్రజాసంఘాల డిమాండ్

**తుర్కయంజాల్,విశాలభారతి:**

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేకమైనదని, దీన్ని వెంటనే సవరించాలని, లేదంటే తిరుగు బాటు తప్పదని వ్యవసాయ కార్మికసంఘం, రైతుసంఘం సీఐటీయూ నేతు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో ని ఓ కన్వెన్షన్ హాల్‌లో కేంద్ర బడ్జెట్ ప్రజలపై ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహిం చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, రైతుసంఘం నాయకులు పి.జంగారెడ్డి, సీఐటీయూ నాయకులు వీఎ స్‌రావు మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇప్పటికి 20 కోట్ల మంది పేదరికం లో మగ్గుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఈ తరుణంలో ఎన్డీయే సర్కార్ పేదల వ్యతి రేక బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. పేదల జీవనోపాధిని పెంచాలని సూచించారు. రైతాంగానికి సబ్సిడీల్లో కోత విధించడం సరి కాదన్నారు. కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాల న్నారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.రాంచందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య, చంద్రమోహన్, కె.జగన్, మధుసూదన్ రెడ్డి, డి.కిషన్, డి.జ గదీష్, జె.రుద్రకుమార్, జి. కవిత, నర్సిరెడ్డి, పుష్పమ్మ, సీహెచ్ జంగయ్య, ఆర్.జంగయ్య, కె.జంగయ్య, శ్యాంసుందర్, తావునాయక్, టి .నరసింహ, సీహెచ్ బుగ్గరాములు, సీహెచ్ ఎల్లేష్, మండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే గాంధీ, నాగేందర్ యాదవ్ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

శేరిలింగంపల్లిలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అన్నారు. మంగళవారం రూ. 65 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాం తాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాప చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అలిండ్ సొసైటీ, భాగ్య లక్ష్మి నగర్ ఫేస్ 2 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమా ణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందు తున్నాయని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కా ర్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రె సిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెం కటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు,ఖైయ్యూ మ్, శ్రీనివాస్,భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి,సెక్రటరీ సూర్య జనార్దన్, తదిత రులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను కాపాడండి

- ట్రాఫిక్ సిఐ విజయమోహన్ కి వినతి పత్రం సమర్పించిన డివైఎఫ్ఐ నాయకులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలో తరుచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ ని కలిసి వినతి పత్రం ను అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా పట్టణ కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్డు, తంగడపల్లి చౌరస్తా, చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో ఇరువైపులా ట్రాఫిక్ కానిస్టే బుళ్లను ఏర్పాటు చేయాలి. వలిగొండ ఎక్స్ రోడ్డు, తంగడపల్లి చౌరస్తా, చౌటుప్పల్ బస్ స్టాండ్ సర్కిల్లో జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలి. ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి. పండుగ సమయాలలో, అదనపు ట్రాఫిక్ సి బ్బందిని ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాదాల నుండి ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తెలిజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యుమ్,నాయకులు రత్నం శ్రీకాంత్, పల్లె శివకుమార్, నేరడి మహేష్, ఖాసీం పాల్గొన్నారు.



హలీం విక్రయదారులతో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సమీక్ష సమావేశం.

# హలీం విక్రయాల్లో నాణ్యాతా,శుభ్రత పాటించాలి

- హలీం విక్రయదారులతో జోనల్ కమిషనర్ సమీక్ష సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

హలీం విక్రయాల్లో నాణ్యాతా, శుభ్రత పాటించాలి శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి కోరారు.ఆయన ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్ లోని హలీం విక్రయ దా రులందరితో మంగళవారం సమావేశాన్ని జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశా న్ని ఏర్పాటు చేశారు.హలీం తయారీలో తీసు కోవాల్సిన పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, తీసుకోవలసిన చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయడం గురించి వారికి క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో డాక్టర్ విల్సన్ డిడి పశువైద్యాధికారి, అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్,అలాగే అన్ని సర్కిళ్ళ అసి స్టెంట్ సిటీ ప్లనర్స్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు, తదితరులు హాజరయ్యారు.



చిన్నారి జెశ్విక శ్రీయ అన్నప్రాసనలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ .



గ్రామ దేవత పూజలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, ఉదయ్ కిరణ్

# జెశ్వికశ్రీయ అన్నప్రాసనలో జగదీశ్వర్ గౌడ్

- జగదీశ్వర్ గౌడ్ కు యలమంచిలి ఉదయ్ కిరణ్ సత్కారం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కా ర్యదర్శి యలమంచిలి ఉదయ్ కిరణ్, నవ్య శ్రీ,దంపతుల ద్వితీయ పుత్రిక జెశ్విక శ్రీయ అన్నప్రాసనలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.స్థానిక గ్రామ దేవత పూజలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ మేరకు చిన్నారికి శుభాశీస్సులు అందజేసి అన్నప్రాసన చేశారు. అలాగే ఇటీవల జిహె చ్ఎంసి కౌన్సిల్లో స్టాండింగ్ కమిటీ సభ్యు డిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీశ్వర్ గౌడ్ ను యలమంచిలి ఉదయ్ కిరణ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యల మంచిలి ఉదయ్ కిరణ్ స్వగ్రామమైన నా యుడుపేట గ్రామంలో జరిగిన ఈ వేడుకల్లో మణుగూరు ఎక్స్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వ రరావు,ఖమ్మం నగర సీనియర్ న్యాయవాది కండపునేని రత్నాకర్, నాయుడుపేట ముద్దు లగూడెం గ్రామస్తులు మొరంపూడి వెంకటే శ్వరరావు, మాదాల నాగబాబు, దొండపాటి రామారావు, యలమంచిలి రంగారావు, కర్ల పూడి బాలానందం, మాదాల శేషగిరి,మాద మంచి శ్రీనివాసరావు,దొడ్డ లక్ష్మణరావు,అ శోక్,రాజా, నాగసాయి,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ బకాయిలను విడుదల చేయాలి



**నేరేడుచర్ల, విశాలభారతి:**
మండలంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలు పండించిన పంటకు క్వింటాకు రూ. 500 బోనస్ వస్తుందన్న ఆశతో వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి కేంద్రాలకు అమ్మారు. కానీ మూడు నెలలు గడిచినా కూడా ఇంత వరకు 500 బోనస్ అన్నదాతలకు అందక ఇబ్బంది పడుతున్నారు. ఇంకా రైతులకి పూర్తి స్థాయిలో రుణమాఫీ అందక, రైతు భరోసా డబ్బులు వానాకాలం పంటకు ఇవ్వకపోగా ,యాసంగి పంటకు మూడు ఎకరాల లోపు కూడా అందరికీ అందక, రైతన్నలు ఇబ్బంది పడడం జరుగుతుందన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూడెడ్ల వెంకట్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా యాచారం మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూడెడ్ల వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మహా శివరాత్రి' శివ భక్తులు అందరికీ అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన ఆధ్యాత్మిక పండుగన్నారు. నేడు శివుడిని ఆరాధించడం అత్యంత పవిత్రం. రోజంతా ఉపవాసం ఉంటూ, భజనలతో ఉత్సాహంగా, భక్తిపూర్వకంగా పూజలు జరుపుకుంటారన్నారు. ఈ శుభసందర్భంగా భగవంతుడు మనందరిలో ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వం కలిగించాలని అన్నారు.

## నేడు నందివనపర్తి కి ఎమ్మెల్యే రాక

- శివరాత్రి సందర్భంగా గ్రామంలోని ఆలయాన్ని దర్శించుకొనున్న ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

శివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి యాచారం మండలం నందివనపర్తిలోని సిద్దేశ్వర ఆలయం , నందీశ్వర మహాక్షేత్రానికి చేరుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు , బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్ర శేఖర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సాయంత్రం 5 గంటలకు గ్రామానికి రానున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు.

## మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి ప్రత్యేక బస్సులు



**తొర్రూర్, విశాలభారతి:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం పట్టణ కేంద్రంలో బుధవారం ఉదయం ఐదు గంటల నుండి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తొర్రూర్ నుండి పాలకుర్తికి పెద్దలకి 80 రూపాయలు, పిల్లలకి 40 రూపాయల చార్జీ లు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తొర్రూర్ పట్టణ పరిసర ప్రాంత గ్రామాల వాసులు, భక్తులు సద్వినియోగం చేసుకొని శివపార్వతుల కృపకు పాత్రులవ్వాలని కోరారు.



## విద్యార్థుల ఉపాధికి పెద్దపీఠం

- ప్రిన్సిపాల్ డా.బి.విమల్ సుకుమార్
- ప్లేస్ మెంట్ డ్రైవ్ కు విశేష స్పందన.

**విశాలభారతి,ఓయూ:**

తమ విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఉన్నత విద్యా తో పాటుగా వారికి ఉపాధి కల్పన కోసం కృషి చేస్తామని వెస్లీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలాల ప్రిన్సిపాల్ డా.బి.విమల్ సుకుమార్ అన్నారు. మంగళవారం వెస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్లేస్ మెంట్స్ డ్రైవ్ లో అయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా విద్యా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్లేస్ మెంట్ డ్రైవ్ లో టెక్ మహీంద్రా, కమల్ క్యూ, కార్వాన్, జీనియస్, కనెక్ట్ ,క్యాన్ లాంటి ప్రతిష్టాత్మకం అయిన సంస్థలు ఈ డ్రైవ్ లో పాల్గొన్నాయని చెప్పారు. ఇక వివిధ కంపెనీలు పలువురు విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. వారికి అయిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నగరంలో పలు విద్యా సంస్థల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్ మెంట్స్ సెల్ ఆఫీసర్ పి.శ్రావిన్ కృపాకర్ పాల్గొన్నారు.



## శైవక్షేత్రాల్లో శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి,విశాలభారతి:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు శివాలయాలలో పార్వతిపరమేశ్వరుల కళ్యాణం ఘనంగా జరిగాయి.కూకట్పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయం ఫతే నగర్ లోని శివాలయంలోనూ మంగళవారం మహాదేవుడి కళ్యాణం కన్నుల విందుగా జరిపారు.ఈ కళ్యాణ ఉత్సవాలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, పుష్ప రెడ్డి ,కుక్కల రమేష్, మేకల రమేష్, కుక్కల రాజు, గూడెపు నాగరాజు, వరహాల స్వామి, శివా చౌదరి, బాలరాజు, నరేష్, రాజ్ పటేల్ ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





## నేటి నుండి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాలు

- మహాశివరాత్రికి భారీగా ఏర్పాట్లు
- ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి**



అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాలు ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ తెలిపారు. మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశామని, వాహనాల రద్దీ ఏర్పడకుండా ఎక్కడికి అక్కడ పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు మజ్జిగ, మంచినీరు సదుపాయం కల్పించామని, మూడు చోట్ల హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశామని అన్నారు. నలుమూలల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దీవెనలు పొందాలని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

## యాచారం సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి**



యాచారం సీఐగా ఎడ్మ నందీశ్వర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ నరసింహ రావు మల్కాజ్ గిరి సిసియల్ కు పంపడంతో ఆ స్థానంలో నందీశ్వర్ రెడ్డి నీ నియమించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు.



## వీరమల్ల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:**
వీరమల్ల లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన వీరమల్ల లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి,మండల సీనియర్ నాయకులు యాస ముత్తారెడ్డి,ఇమ్మిరెడ్డి మల్లారెడ్డి, దేవి రెడ్డి నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ భూరెడ్డి సంజీవరెడ్డి,మాజీ ఎంపీటీసీలు యాస పుల్లారెడ్డి, బండపల్లి సాగర్, నకిరేకంటి వెంకన్న, మాజీ వార్డ్ సభ్యులు పూజల కోటయ్య,జెసిబి వెంకన్న, వీరమల్ల కోటయ్య, వీరమల్ల హుస్సేన్,మేడిపల్లి అశోక్, సేవాదళ్ మండల అధ్యక్షుడు నెల్లుట్ల మహేష్,బండపల్లి చందు, జలంధర్,వెంకటేష్,బత్తిని వెంకటేష్, నెల్లుట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

**నర్సింహులపేట, విశాలభారతి:**



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి వారికి రూ.58వేల రూపాయలతో దాతలు గోగు అభినవ్ రెడ్డి,కుంభం దామోదర్ రెడ్డి(లేట్),బొల్లం మోహన్ రావు,ఓలం యాదగిరి,సితిరాల మోహన్ రావు,బొల్లం రమేష్ బాబు,వేముల నరసింహా రెడ్డి,ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మలు స్వామి వారికి బహుకరించారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని స్వామివారికి బహుకరించినట్లు తెలిపారు.



## తునికాకు మోడెం సకాలంలో కొట్టించాలి

- తునికాకు యూనిట్లను వేలం పాటలు ప్రారంభించాలి
- సిపిఐ మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి

**మణుగూరు, విశాలభారతి:**

తునికాకు మోడెం సకాలంలో కొట్టించాలని ,తునికాకు యూనిట్లను వేలం పాటలు నిర్వహించి గాని,ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా గాని తునికాకు సీజన్ ప్రారంభించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి ముద్దా. బిక్షం, మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఈ విషయమై మణుగూరు డివిజనల్ ఫారెస్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పుల్లారావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో ఏజెన్సీ లోని గిరిజన, గిరిజనేతర పేదలకు తునికాకు సీజన్ ఉపాధి లాగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరు అని, దీనికోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదని అన్నారు. ప్రభుత్వం సకాలంలో యూనిట్లను వేలంపాటలు నిర్వహించి గాని, ప్రభుత్వం ద్వారా నిర్వహించడం ద్వారా గాని మోడెం నరికించే పనులు సకాలంలో చేపడితే తునికాకు ఉత్పత్తి విస్తృతంగా వస్తుందని, ఆకు ఏపుగా పెరుగుతుందని, ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లభిస్తుందని, ఆదాయం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మిట్టపెల్లి. రాజేందర్, ఎం. సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**కాప్రా,విశాలభారతి:**

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ యొక్క సిసి రోడ్ పీర్లకోట నుండి బాక్స్ రేట్ వరకు ఉన్న నాలుగు లైన్లలో ఉంటున్న అలాగే ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని,డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనస్పెక్టర్ చారి, నాయకులు వంజలి ప్రవీణ్,గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ దుర్గారెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, శశి రాజ్, మహేష్, గణేష్, రామకృష్ణ, చారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
26.02.25
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్గా కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్.

ఎల్బీనగర్ ,విశాలభారతి :



జిహెచ్ఎంసి ఆఫీస్ లో స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందు కున్న హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్.

# ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం జీవన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

బాల్కొండ నియోజకవర్గలోని మోర్తాడ్ బాల్కొండ మండలంలో ఎంఎల్సీ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ,బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ బండారు భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్అదిలాబాద్మెదక్ నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.అంజిరెడ్డి చిన్నమైల్ కి మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకి మొదటి ప్రాధాన్య ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి, మోర్తాడ్ మండల అధ్యక్షులు నరేష్,బి.యన్.రెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ,రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నూతనకల్, విశాలభారతి:

మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పుల నాగయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సమాజంలో గల వివిధ హోదాలను కలెక్టర్,డీఈవో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంటి సంబంధిత వేషాధారణలను ప్రదర్శించి అలరించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు మంచి హోదాల్లో ఉండాలని, అందుకు నిరంతరం కృషి చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుల శ్రమను ఈ ఒక్కరోజు అనుభవించిన మీరు నేటిలాగే గుర్తుంచుకొని ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లింగాల శ్రీనివాస్ గౌడ్,రేణుక, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మండలిలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలి

తొర్రూరు, విశాలభారతి:

ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం లో భాగంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీగా పనిచేసిన సమయంలో సమస్యల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేశారో,మండలిలో బలమైన వాణి ఏ విధంగా వినిపించారో ఉపాధ్యాయులకు వివరించారు.ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేలా మండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. తాను గెలిస్తే ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల వాణిని కౌన్సిల్ లో బలంగా వినిపించగలనని, పోరాడగలనని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు,నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుకి కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్టో, ఉపాధ్యాయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలనకు కృషి చేశాం

- తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సీఐ ఆర్. ప్రవీణ్

తొర్రూరు, విశాలభారతి:



తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని పలు ప్రాంతాలలో గుడుంబా నిర్మూలనకు పూర్తిస్థాయిలో కృషి చేశామని ఎక్సైజ్ జనగాం ఏపీఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ రాజేశుని ప్రవీణ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్లో భాగంగా ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలహాసన్ రెడ్డి ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు ఆధ్వర్యంలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించిన దాడులలో 96 కేసులు నమోదు చేసి 117 మంది వ్యక్తులను అరెస్టు చేసి 584 లీటర్ల నాటుసారాయి,3477 కేజీల నల్ల బెల్లం, 261 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని 5130 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 32 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. 217 మంది వ్యక్తులను తహసిల్దార్ ల ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందని, 16 మంది వ్యక్తులపై బ్రీచ్ కేసులు నమోదు 6 గురు వ్యక్తులను రిమాండ్ చేసి రూ.2 లక్షల 30 వేల జరిమానా కట్టించినట్లు తెలిపారు. జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ ఆధ్వర్యంలో వివిధ నేరాలపై పట్టుబడిన 59 వాహనాలకు వేలం వేయడం జరిగిందన్నారు. సమావేశంలో తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్. శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీ పరమేశ్వరులపై నేరుగా సూర్యకిరణాలు

గరిడేపల్లి, విశాలభారతి:



పార్వతీ పరమేశ్వరుల పై నేరుగా సూర్య కిరణాలు పడిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం చోటుచేసుకుంది.ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శివరాత్రి ముందు రోజుల్లో లేదా శివరాత్రి రోజున సూర్యకిరణాలు గర్భగుడిలోని మూలవిరాట్లను తాకుతాయని శివాలయ అర్చకులు కొంపెల్లి కృష్ణశాస్త్రి తెలిపారు. సూర్యభగవానుడు గరిడేపల్లిలో కొలువైన శ్రీ పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల పై సూర్య కిరణాల రూపంలో స్వామివారి విగ్రహాన్ని తాకటం అద్భుత దృశ్యంగా భక్తులు చెబుతున్నారు. ఈ విశేషాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చీరాల అంజయ్య పార్థివ దేహానికి నివాళులు

- దండం రామ్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్ తండ్రి చీరాల అంజయ్య అనారోగ్యం కారణంగా సోమవారం రాత్రి మరణించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి నాయకులు దండెం రాంరెడ్డి,ఆరుట్ల గ్రామంలో అంజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా, బహదూర్ నాయక్, బిఆర్ఎస్ నాయకుడు దాసరిమోని ప్రవీణ్ ముదిరాజ్, చంద్రశేఖర్ చారి, ఆరుట్ల ఒగ్గు కళాకారుడు సాయి, చిందం జంగయ్య, కందాల నరేష్, జాటోత్ సాయి, ఉసిగారి మధు, తంగడిపల్లి అక్షయ్ రెడ్డి, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గరిడేపల్లి, విశాలభారతి:

మండల కేంద్రంలోని తుంబాయి గడ్డ ఎంపీపీ ఎస్ లో పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు డీఈవో,ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. డీఈవోగా చాగంటి. వరుణ్ తేజ్, ఎంఈఓగా సురోజు నిత్యశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా ప్రధాని చైత్ర, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కే. లక్ష్మీనారాయణ, షేక్ జానీమియా, కె. నవ్య, జీ. విజయలక్ష్మి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలి

గరిడేపల్లి, విశాలభారతి:

వేసవిలో తాగునిటీ ఏద్దడిని నివారించాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యస్ కె యాకుబ్ ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం మండల పరిధిలోని కితవారిగూడెం గూడెంలో గల సుందరి బిక్సమయ్య భవన్ లో మాజీ సర్పంచ్ ఏమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడుతూ వేసవి కాలం వస్తుండటంతో ప్రభుత్వం తాగు నీటి విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. అసలే స్థానిక ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలో అభివృద్ధి కుంటూ పడిందని ప్రత్యేక అధికారులు నామ మాత్రంగ వస్తూ తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారు అని అన్నారు ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నీటి సరఫరా సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అధికారులు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేసారు కావున ప్రభుత్వం తక్షణమే తాగు నీటి ఏద్దది నివారణకు చర్యలు తీసుకొని గ్రామాలని ఆదుకోవాలని కోరారు



# అనీల్ యాదవ్ ను సన్మానించిన కల్లూరు యువత

నేరేడుచర్ల, విశాలభారతి:

మండల కేంద్రంలోని కల్లూరు గ్రామం నుండి తెలంగాణా రాష్ట్రం తరపున,71వ జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆడి,తిరిగి గ్రామానికి విచ్చేసిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కి, మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికారు.భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉంటూ,కల్లూరు గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళాలని, క్రీడారంగంలో దేశం గర్వించేలా నీ ప్రతిభను కనపర్చాలని, మనసారా కోరుకుంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో బుడిగే సతీష్ కుమార్, చామకూరి వినోద్,చామకూరి పని కుమార్,అనంతు సతీష్,పుల్లెంల వీరస్వామి,బుడిగ వినయ్, కుక్కడపు మనోజ్,కటిగోల నవీన్, అనంతు వేణు, బత్తిని సంజయ్ పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అనివార్యం

- సెయింట్ పాల్స్ పాఠశాలలో ఇంగ్లీష్ ఫెయిర్
- ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్

కాప్రా,విశాలభారతి:

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ సెయింట్ పాల్స్ పాఠశాలలో ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా వారి ప్రతిభను గుర్తించడమే కాకుండా వారి అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు.ఈ యొక్క ఇంగ్లీష్ ఫెయిర్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ అభివృద్ధికి ఎంతో దూదపడుతుందని కరస్పాండెంట్ సత్య రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యా రెడ్డి, ఉపాధ్యాయులు వజ్రవతి, శాలిని, మణికుమారి, లక్ష్మీనాయుడు, రెహానా, చంద్రలేఖ, ప్రేమలత, సంధ్యారాగూర్, ఉమ, సబిత, సునీత, ప్రతిక్ష, హరిత, శిల్ప, షాహిద, గీతిక, సుమిత్ర, రాజ్యలక్ష్మి, జయంతి స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

# రాగి అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- జి. చెన్న కిషన్ రెడ్డి

ఆమనగల్లు,విశాలభారతి :

కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రం రోజువారీగా కొనసాగుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో బాటసారులకు, ప్రయాణికులకు బస్టాండ్ ఆవరణలో ఉన్నవారికి రాగిజావ తీసుకోవడం వల్ల ఎంతో పౌష్టికాహారం లభిస్తుందని మాజీ గవర్నర్ జి చెన్న కిషన్ రెడ్డి అన్నారు. ప్రతిరోజు 350 మందికి రాగి జావా అందిస్తున్నట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, లయన్స్ క్లబ్ సభ్యులు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, చేగూరి వెంకటేష్, బిచ్చ నాయక్, గుగిళ్ళ లక్ష్మయ్య, గంప శ్రీనివాస్, దూదే రాజేందర్, డ్రైవర్ రాజు, లియో తరుణ్, పిప్పల వెంకటేష్, గోవర్ధన్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వేణు పంతులు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి సుధీర్ బాబు

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లో అధికారులు సిబ్బంది పనితీరు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మంగళవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను స్టేషన్ రికార్డులను పరిశీలించడంతోపాటు రిసెప్షన్ పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు సిసిటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.సమస్యాత్మక ప్రాంతాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

## కెపిహెచ్.బి కాలని నూతన సిఐకి శుభాకాంక్షలు

కూకట్ పల్లి,విశాలభారతి:

కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలని పిఎస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటంలో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూన సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.







# గెలుపు బాటలో బీసీ బిడ్డ పూల రవీందర్

- బీసీ సంఘాలు, ఉద్యమకారుల నుంచి భారీ మద్దతు
- పూల రవీందర్‌కు అడుగడుగునా అపూర్వ స్పందన
- గతంలో ఆరేండ్లుగా ఎలాంటి మచ్చలేకుండా ఎమ్మెల్సీగా విధులు
- సమస్యలపైనా అవగాహన ఉన్న నాయకుడిగా గుర్తింపు
- వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వైపే టీచర్లు





వరంగల్ /నల్లగొండ, విశాలభారతి:

వరంగల్, ఖమ్మం, నల్లగొండ, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈ స్థానంలో 19 మంది పోటీలో ఉన్నా.. నలుగురు అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది. దీంట్లో బీసీ బిడ్డ, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ గెలుపు బాటలో ఉన్నట్టు టీచర్లలో ప్రచారం జరుగుతోంది. గతంలో ఆరేండ్ల పాటు మండలిలో ఎన్నోసార్లు సమస్యలు ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషిచేసిన వారిలో ముందున్న వ్యక్తి పూల రవీందర్. టీచర్ల ప్రతినిధిగా ఎలాంటి మచ్చలేకుండా బాధ్యతల్లో కొనసాగిన ఆయన తాజాగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉండటంతో అందరి చూపు అటువైపే మళ్లింది. అందరికి ఆత్మీయునిగా, అందరి నోళ్లలో నాలుకగా మెదిలిన ఆయనకు ఈ ఎన్నికల్లో మద్దతు భారీగానే వస్తోంది. పోటీ ఉన్నప్పటికీ గెలుపు బాటలో పూల రవీందర్ ముందంజలో ఉన్నట్టు ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి వినబడుతోంది. అనేక ఉద్యోగ ఉపాధ్యా సంఘాలు, బీసీ సంఘాలు కూడా మద్దతు ప్రకటించడంతో విజయం నల్లేరు మీద నడకేనని మేధావులు అభిప్రాయపడుతున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది ఉన్నా ప్రధాన పోటీ ఐదారుగురి మధ్యే ఉంది. నలుగురు పీఆర్‌టీయూ నేపథ్యం ఉన్న అభ్యర్థులే కావడం గమనార్హం. పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రధానంగా బీసీవాదానే నమ్ముకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీ సంఘాల మద్దతుతో బరిలో నిలిచిన ఆయనకు ఇప్పటికే టీచర్లు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 30 సంఘాలు మద్దతుగా నిలిచాయి. ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో 25,797 ఓట్లలో 20వేల ఓట్లు బీసీ ఉపాధ్యాయ ఓటర్లవే. అయితే టీచర్ల జేఏసీ జాక్టో తరపున ప్రస్తుతం పూల రవీందర్ పోటీ చేస్తున్నారు. ఆయనకు బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాసతో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మద్దతు ఇవ్వడం విశేషం.! మిగతావారికి బీసీ సంఘాల నుంచి పెద్దగా మద్దతు లభించడం లేదనే చర్చ బాహటంగానే సాగుతోంది. పలువురు బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ అన్నింటిపై అవగాహన ఉన్న, అనుభవం ఉన్న పూల రవీందర్‌వైపై ఉపాధ్యాయులు మొగ్గుచూపే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ వాదమే ఆయన్ను విజయం వైపు నడిపిస్తుందనే చర్చ నడుస్తోంది.

**ప్రచారం జోరు..**

ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఆయన జాక్టో నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీల సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆరేండ్లు ఎన్నో సమస్యలపై తన గళాన్ని వినిపించానని, ఇప్పుడు కూడా టీచర్లకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత తన భుజాలపై వేసుకుంటానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తెలిపారు. తాను అనేక జిల్లాల్లో పాఠశాలలు, టీచర్ల సమస్యలపై అధ్యయనం చేశానని, స్కూళ్ల పరిస్థితిని గమనించానని చెప్పారు. ప్రణాళికబద్ధంగా విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు, ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధికి చేస్తానని హామీనిచ్చారు. హెల్త్ కార్డులు, కనీస వేతనాలు, బీమా సౌకర్యం, పీఎఫ్, బెనిఫిట్స్ వంటి సదుపాయాల విషయంలో శాసన మండలిలో తన వాణి వినిపిస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎమ్మెల్సీగా తనను ఆశీర్వదించాని కోరారు.



# సెల్ ఫోన్ దొంగతనాలు చేస్తున్నా మైనర్ బాలుడు

- 63 రకాల స్మార్ట్ సెల్ ఫోన్లు, 8 రకాల బేసిక్ సెల్ ఫోన్లు రికవరీ
- జ్యుడీషియల్ కస్టడీకి పంపించిన హయత్ నగర్ పోలీసులు

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలుడు సెల్ఫోన్ దొంగతనాలు చేస్తూ పట్టుబడినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సెల్ఫోన్ దొంగతనాలు చేస్తున్న మైనర్ బాలుని హయత్నగర్ పోలీసులు జ్యుడీషియల్ కస్టడికి పంపించినట్లు తెలిపారు. ఇట్టి బాలుడు మరొక బాలుడుతో కలిసి తన అన్న ఆయన చందు ముంగనూర్ ప్రాంతానికి చెందిన వారితో పాటు వారి యొక్క సహాయ సహకారాలు తీసుకుంటూ బస్టాండుల్లో రద్దీగా ఉండే ప్రదేశాల్లో మరియు కూరగాయల మార్కెట్లో సెల్ఫోన్ దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. సెల్ ఫోన్ లను తక్కువ ధరకు అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఉండేవారని పేర్కొన్నారు. వీరు షార్ట్స్ వేసుకున్న వ్యక్తులను టార్గెట్ పెట్టుకొని ప్యాకెట్లలో సెల్ ఫోన్లు దొంగతనం చేసేవారని అట్టి బాలుడి నుండి 63 రకాల స్మార్ట్ ఫోన్ లను, 8రకాల బేసిక్ ఫోన్ లను రికవరీ చేసుకున్నట్లు తెలిపారు.



# శివరాత్రిని పురస్కరించుకొని ముస్తాబవుతున్న దేవాలయం

- శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాలు
- మహాశివరాత్రికి భారీగా ఏర్పాట్లు
- ఆలయ చైర్మన్ పిశాటి సత్తిరెడ్డి

పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమగల్ లో మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలకు ముస్తాబు అవుతున్నట్లు దేవస్థానం ఆలయ చైర్మన్ పిశాటి సత్తి రెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశామని,భక్తులకు మంచినీరు సదుపాయం కల్పించడం హయత్ నగర్ డివిజన్ తో పాటు , చుట్టు పక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వరా స్వామి వారి దీవెనలు పొందాలని ఆలయ చైర్మన్ పిశాటి సత్తి రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్, బండారి స్వామి, కొత్తపల్లి లింగాచారి, కళ్లెం పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- హెజ్యూజే నాయకులకు మంత్రి కొండా సురేఖ హామీ



హైదరాబాద్,విశాలభారతి:

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్యూజే-టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా హెచ్యూజే 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్ యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డులతో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రైతు బీమా మాదిరి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా అమలు చేయాలని మంత్రిని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టులు చనిపోతే వారి కుటుంబాలకు కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా జీవిత బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ... జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ ఇంచార్జ్ మంత్రి అయిన ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కూడా జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తానని చెప్పారు. ఇండ్ల స్థలాల సమస్య విషయంలో సీఎం నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ యుజే కార్యవర్గ సభ్యులు, సీనియర్ మహిళా జర్నలిస్టులు కంచి లలిత, పెద్దిరెడ్డి విజయ తదితరులు మంత్రి కొండా సురేఖకు శాలువా కప్పి సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, కోశాధికారి బట్టి పాటి రాజశేఖర్, నాయకులు చిట్యాల మధుకర్, క్రాంతి, కొడవటి నవీన్, పూర్ణచందర్, రాజు, రేణయ్య తదితరులు ఉన్నారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను కలిసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రమేష్, మొండయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# పట్టభద్రులు పనిచేసే వ్యక్తికి పట్టం కట్టండి

- స్వతంత్ర అభ్యర్థి వైఎస్ఆర్ ను గెలిపించండి
- హనుమకొండ జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో యాదగిరి శేఖర్ రావు గెలుపుకు విస్తృత ప్రచారం

విశాలభారతి ఎల్కతుర్తి :

హనుమకొండ జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించారు. నిరుద్యోగ యువత సంక్షేమం, పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న యాదగిరి శేఖర్ రావును గెలిపించు కుందామన్నారు. విద్యారంగం బలోపేతానికి శేఖర్ రావు కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బంది సమస్యల కోసం పోరాడే వ్యక్తి, ఎన్ఐఓఎస్ ద్వారా రాష్ట్రంలో సుమారు లక్ష మందికి పైగా డిస్టెన్సులో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడానికి కారకుడు యాదగిరి శేఖర్ రావు అని అన్నారు. మేధావులు, విద్యావంతులకు, పట్టభద్రులు, నిరుద్యోగులు అందరూ ఫిబ్రవరి 27 వ, తేదీ రోజు జరిగే పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ లో పాల్గొని యాదగిరి శేఖర్ రావు (సీరియల్ నెంబర్.47) కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తక్కల్లపల్లి బుచ్చిబాబు, సంతోష్ రావు, దేవేందర్ రావు, సుధీర్ రావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోమారం ఆదర్శ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

- ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం.

సైదాపూర్ ,విశాలభారతి:

మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాలలో బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు,విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు .విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బండారి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ లో అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువుల్లో రాణించి తల్లి తండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కుమార్ రజనీకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేపే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్(ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్) రెండు ఎమ్మెల్సీ స్థానాలకు, నల్లగొండ, వరంగల్, ఖమ్మం(ఉపాధ్యాయ) ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇప్పటికే ఆయా జిల్లాల పరిధిలో అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. కాగా, మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసింది. కరీంనగర్ రెండు ఎమ్మెల్సీ స్థానాల నుంచి మొత్తం 56 మంది అభ్యర్థులు పోటీలు ఉన్నారు. ఇందులో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి 19 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. మొత్తంగా మూడు ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ఉత్కంఠరేపుతున్నది. ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు.. ఎవరి బలమెంత అన్న చర్చోపచర్చలు టీచర్లు, గ్రాడ్యుయేట్లలో జోరుగా సాగుతున్నాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఎవరూ గెలిచే అవకాశాల్లేవన్న ప్రచారమున్నది. ఈ నేపథ్యంలో మొదటి ప్రాధాన్యత ఓటు ఒకరికి వేస్తే.. ఎవరికి రెండు, మూడు, నాలుగో ప్రాధ్యాత ఓట్లు వేయాలన్న చర్చోపచర్చలు నడుస్తున్నాయి. ఎవరు మొదటిస్థానంలో ఉంటారు.. ఎవరు ముందుగా ఎలిమినేట్ అవుతారు.. ఎలిమినేట్ అయిన వారి రెండో, మూడో ప్రాధాన్యత ఓట్లను ఎవరికి బదలాయించాల్సి వస్తుందన్న అంచనాలు, చర్చలు హాట్‌హాట్‌గా జరుగుతున్నాయి.




# ఐఎంఎస్ లో ఘనంగా ఫేర్ వెల్

- పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

విశాలభారతి నల్గొండ:

పాఠశాలలో విద్యార్థులు నేర్చుకున్న విద్యా బుద్ధులు, అలవర్చుకున్న క్రమశిక్షణను బాహ్య ప్రపంచంలోనూ అమలు చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐఎంఎస్ సంస్కృతి చైర్మన్ జానకీ రాంరెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాల విద్య ప్రతి వ్యక్తి జీవితంలో మరిచిపోలేని అనుభూతి ని కలిగిస్తోందని చెప్పారు. పదో తరగతి పూర్తితో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ముఖ్యమైన అధ్యాయం ముగుస్తుందని చెప్పారు. మరోవైపు బయట ఒక సరికొత్త అధ్యాయం మన కోసం ఎదురుచూస్తోంద ని వ్యాఖ్యానించారు. ఐఎంఎస్ సంస్కృతి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జానకీ రాంరెడ్డి విద్యార్థులకు భవిష్యత్తులో ఎదిగేలా కీలక సూచనలు చేశారు. తాము




విద్యనభ్యసించిన విద్యార్థులకు పాఠశాలతో, ఉపాధ్యాయులతో, సిబ్బందితో ఒక అనుబంధం ఏర్పడుతుందన్నారు. ఆ అనుబంధాన్ని విడిచి బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు విద్యార్థులు ఎంతగానో బాధ పడుతుంటారని చెప్పారు. ఆ జ్ఞాపకాలను నింపుకుని బయటకు అడుగు పెడుతున్న వారికి కొత్త విద్యార్థులు వీడ్కోలు పలుకుతారన్నారు. వీడ్కోలు పార్టీలో భాగంగా పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ అలక జానకీ రాంరెడ్డి, చీదేటి లక్ష్మారెడ్డి, సుంకి రమణారెడ్డి, యర్రమాద జానకిరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.





# నేడే మహాశివరాత్రి మహా జాతర

- ముత్తారం త్రికుటేశ్వర ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కాజీపేట ఏసీపీ తిరుమల్
- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు
- పంచమ వార్షిక జాతరకు పోటెత్తనున్న భక్తులు

విశాలభారతి భీమదేవరపల్లి:

మండలంలోని ముత్తారం గ్రామంలో కొలువై ఉన్న కాకతీయుల కాలంనాటి త్రికూటేశ్వర ఆలయం మహాశివరాత్రి జాతరకు సిద్ధమైంది. బుధవారం ఉదయం రుద్రాభిషేకంతో ప్రారంభమై, రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవం ప్రత్యేక అభిషేకాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. గురువారము ఉదయం శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్ధేశ్వర మహారాజ్ ప్రవచనం అనంతరం మహా అన్న ప్రసాదం కార్యక్రమం ఉంటుందని అన్నారు తెలిపారు.

**ఆలయ ప్రాశస్త్యం**

12వ శతాబ్దంలో కాకతీయ కాలంలో నిర్మించ బడిన ఈ ఆలయం బ్రహ్మసూత్రము కలిగిన శివలింగంతో విరాజిల్లుతున్నది. ఈ ఆలయంలో సంక్లిష్టమైన శిల్పాలతో అలంకరించబడిన స్తంభాలు ఉన్నాయి. రెండు శివలింగాలు మహా మృత్యుంజయ, సూర్యేశ్వర శివలింగాలు ఉన్నవి. మరోవైపు వాసుదేవ ఆలయం శిథిలావస్థలో ఉన్న విగ్రహం ఉన్నది. ఆలయ బయటి భాగంలో వినాయకుడు, హనుమాన్ విగ్రహాలు ఉన్నవి.

**దాతల సహకారంతో అభివృద్ధి పనులు**

2021 నుండి దాతలు భక్తుల సహకారంతో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. త్వరలో ధ్వజస్తంభం, నంది విగ్రహం, నవగ్రహాలు, కేశవమూర్తి విగ్రహం, ఆంజనేయస్వామి, వినాయక మంటపం, సరస్వతి దేవి ఆలయ నిర్మాణాలకు భూమి పూజలు జరిగి ఉన్నవి.

**భక్తులు, దాతలు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పనులు**

ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలో మూడు గదుల నిర్మాణం ప్రారంభ దశలో ఉన్నది. సరస్వతి ఆలయానికి భూమి పూజ జరిగి నిర్మాణం కొరకు భక్తులు, దాతలు సహకరిస్తే అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని ఆలయ నిర్వహణ తెలిపారు.





# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలుకు పటిష్ట బందోబస్తు

- బందోబస్తు కి 300 మంది పోలీసులు.
- 163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉన్నది
- ఓటరు కాని వారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు.
- జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్.

సూర్యాపేట,విశాలభారతి:

27వ తేదీన జరగనున్న నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఎన్నికల సామాగ్రికి రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి, మార్గం లో అన్నిస్థితిగతులు పరిశీలించాలని , ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలి అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలని తెలిపారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దని అన్నారు. ఈ నెల 27 వ తేదీన జరుగనున్న నల్గొండ,ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో




ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుందని తెలిపారు. 7 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని, క్యూ లైనులో నిల్చొని ఓటు వెయ్యాలని, ఎన్నికల సిబ్బందికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. ఎవరు తగాదాలు పెట్టుకోవని ,బయట ప్రచారం చేయవద్దని , సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని గ్రహించాలి అన్నారు. 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (144సెక్షన్) అమలులో ఉన్నదని, పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఎన్నికల నియమావళి ప్రకారం ఆంక్షలు ఉంటాయని తెలిపారు.

# సాంకేతిక లోపాలు లేకుండా రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి.

సూర్యాపేట,విశాలభారతి:

ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఎన్నికల ముందు రెండు లక్షల వరకు తీసుకున్న రైతులు బ్యాంకుకు అప్పులు చెల్లించవద్దని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి నేటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వ రైతాంగానికి కేంద్రం చెల్లించాల్సిన వడ్డీ కూడా చెల్లించకపోవడంతో రైతాంగం తీవ్ర అప్పులలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు కన్నా ఎక్కువగా రైతాంగానికి రైతు భరోసా పేరుతో ఎకరానికి 15,000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ సక్రమంగా ఏ రైతులకు కూడా డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇస్తానని చెప్పిన రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా వెంటనే అమలు చేయడంతో పాటు సన్నధాన్యం కు బోనస్ 500 రూపాయలు అందరి ఖాతాలలో వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందాల శంకర్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం,మందడి రామిరెడ్డి, దేవరం వెంకటరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ, ఉప్పలయ్య, పల్లా సుదర్శన్ పాల్గొన్నారు.

# శివ కళ్యాణానికి ముస్తాబవుతున్న కడ్తాల్ శివాలయం

ఆమనగల్లు,విశాలభారతి :

మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని కడ్తాల మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం శివ కళ్యాణానికి ముస్తాబవుతున్నదని నిర్వాహకులు తెలిపారు. శివాలయ ప్రాంగణం మొత్తం పచ్చటి తోరణాలు,పూల హారాలు, విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు మరియు మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేశారు. శివరాత్రి సందర్భంగా రేపు ఉదయం ప్రత్యేక పూజలు మరియు మహాభిషేకం అదేవిధంగా రాత్రికి శివపార్వతుల కళ్యాణం జరగనున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవాలయాన్ని దాతల సహాయ సహకారాలతో అభివృద్ధి పరుస్తున్న నిర్వాహలకు మాజీ సర్పంచ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాలయ ప్రాంగణంలో ఇటీవల దాతల సహకారంతో నూతనంగా



నిర్మించిన కళ్యాణ మండప ఏర్పాటులో నిర్వాహకుల కృషి ,పట్టుదల అభినందనీయమని అన్నారు. శివరాత్రి పర్వదినాన జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు,శివ కళ్యాణం మరియు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చాట్ల సర్వేశ్వర్,గంజి అంజయ్య, అల్లంపల్లి రమేష్, మల్లప్ప, బుచ్చప్ప, మల్లికార్జున్, ఈశ్వరప్ప,మిర్యాణం మహేష్ రాజు,చాట్ల వెంకటేష్,నేతి మల్లేష్,వీరెష్,చాట్ల మల్లేష్, ఆలయ అర్చకులు రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కి పిడిఎస్ యూ వినతి.

సూర్యాపేట,విశాలభారతి:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని.. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించేలా అసెంబ్లీలో విద్యారంగ సమస్యలపై మాట్లాడాలని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికి పిడిఎస్ యూ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పిడిఎస్ యూ నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు రావలసిన పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు దాదాపు 8 వేల కోట్లు రూపాయలు ఉన్నాయని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా విడుదల చేయలేదన్నారు. దీనివల్ల లక్షలాదిమంది విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు లేక అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. కనీసం మౌలిక




సదుపాయాలు లేక, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయడం లేదని, కనీసం మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం,స్వీపర్లు కూడా సరిగా లేని పరిస్థితి దాపురించిందన్నారు. ఇవన్నీ పూర్తి చేయాలంటే విద్యా రంగానికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, అందుకు రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం ఇచ్చినట్టు 20 శాతం నిధులు కేటాయించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, నాయకులు అందడి శ్రీధర్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీతో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్యం

- క్యాన్సర్ కు దేశంలోనే అత్యాధునిక చికిత్సతో రోగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న హైదరాబాద్ యశోద ఆసుపత్రి

సూర్యాపేట,విశాలభారతి;

అత్యాధునిక రేడియేషన్ అంకాలజీ విభాగంలో భారత దేశంలో కెల్లా మొట్టమొదటి సమర్థవంతమైన ఆధునిక చికిత్సతో క్యాన్సర్ రోగుల జీవితాల్లో వెలుగును నింపినట్లు హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఆర్.నివాళిక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాజు హోటల్ లో మలక్ పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం చికిత్స పొంది ఎంతో హాయిగా జీవిస్తున్న పాతరోగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో క్యాన్సర్ వస్తే ఇక జీవితం ముగిసినట్లేనని అనుకునే వారని,అంతేకాకుండా చికిత్స కోసం అంత డబ్బు లేదని భయపడి ఆసుపత్రికి వచ్చేవారు కాదన్నారు.ఇప్పుడు నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీ తో అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని వాటి సహకారంతో సూర్యాపేట కేంద్రంగా కొంతమంది క్యాన్సర్ రోగులకు సమగ్రమైన రక్షణ అందించేందుకు వారి ప్రాణాలను కాపాడేందుకు కట్టుబడి చికిత్స అందించడంతో ఎంతో ఆరోగ్యంగా గత ఐదు సంవత్సరాలుగా జీవిస్తున్నారన్నారు. 2018 నుండి 2022 మధ్యకాలంలో ఈ ఐదుగురు మహిళలు వివిధ రకాల కారణాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్నారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ కావడంతో అత్యాధునిక చికిత్స అందించడంతో రోగం నుండి కోలుకొని వారి పనులు వారు చేసుకుంటున్నారని తెలిపారు. ఈరోజుల్లో జీవనశైలి మార్పులో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి మనిషి పరీక్షలు చేయించుకోవాలన్నారు.తొలి దశల్లో ఆసుపత్రిలో జాయిన్ అయితే తొందరగా రోగం నుండి కోలుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర, పిఆర్ఓ వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# డెకాయిట్ షూటింగ్‌లో మృణాల్



సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్న మృణాల్ ఠాకూర్ మొదటి సినిమాతోనే మంచి సక్సెస్ అందుకుంది. అయితే మృణాల్ చివరగా విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ఆడియన్స్ ను పలకరించింది. ప్రస్తుతం మృణాల్ అడివి శేష్ తో కలిసి డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో మృణాల్ ఫస్ట్ లుక్ ను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. మృణాల్ ఫస్ట్ లుక్ తర్వాత డెకాయిట్ నుంచి ఎలాంటి అప్డేట్ వచ్చింది లేదు. దీంతో ఈ సినిమా అప్డేట్స్ తెలుసుకోవాలని ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మృణాల్ డెకాయిట్ గురించి అప్డేట్ ఇచ్చింది. పేపర్ వెయిట్‌ను చేత్తో గుండ్రంగా తిప్పుతూ తాను డెకాయిట్ షూట్ లో ఉన్న విషయాన్ని వెల్లడించింది మృణాల్. ఇప్పటివరకు రొమాంటిక్, ఫ్యామిలీ డ్రామా సినిమాల్లో నటించిన మృణాల్ కు ఈ సినిమా పూర్తి భిన్నంగా ఉండనుంది. మృణాల్ నటిస్తున్న మొదటి థ్రిల్లర్ సినిమా డెకాయిట్. ఫస్ట్ లుక్ లో మృణాల్ ను చూసి షాకైన అభిమానులు ఈ యాక్షన్ థ్రిల్లర్ లో అమ్మడిని ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఎదురుచూస్తున్నారు. పోస్టర్ లో మృణాల్ లుక్ చాలా భీకరంగా కనిపించడంతో డెకాయిట్ పై ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. ఇదిలా ఉంటే డెకాయిట్ మూవీతో షానీల్ డియో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతుంది. తనకు ద్రోహం చేసిన తన ఎక్స్ లవర్ పై ప్రతీకారం తీర్చుకునే కోపంతో ఉన్న దోషి కథగా డెకాయిట్ ఉండబోతుంది. ఈ సినిమాపై అడివి శేష్, మృణాల్ ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి ఈ సినిమా ముందుగా శృతి హాసన్ దగ్గరకు వెళ్లింది. టీజర్ కూడా రిలీజ్ చేసిన తర్వాత కొన్ని కారణాల వల్ల శృతి తప్పుకోవడంతో ఆ ప్లేస్‌లోకి మృణాల్ వచ్చింది.



# ప్రమోషన్స్‌కు రెడీ

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా పాన్ ఇండియా లెవెల్ లో ఏ రేంజ్ లో సూపర్ హిట్ గా నిలిచిందో తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా, సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు. గతేడాది సెప్టెంబర్ లో రిలీజైన ఈ సినిమా రాజమౌళి సెంటిమెంట్ ను కూడా బ్రేక్ చేసి హిట్ గా నిలిచింది. అయితే ఈ సినిమా ఇప్పుడు మార్చి 28న జపాన్ లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ రంగంలోకి దిగి ఆ చిత్ర ప్రమోషన్స్ ను మొదలుపెట్టాడు. జపాన్ మీడియాకు ఎన్టీఆర్ వర్చువల్ గా స్పెషల్ ఇంటర్వ్యూలిస్తున్నాడు.తెలుగు సినిమాలకు జపాన్ లో కూడా మంచి క్రేజ్ ఉంది. ఇప్పటికే చాలా సినిమాలు అక్కడ రిలీజై ఘన విజయాన్ని సాధించాయి. గతంలో ఆర్ఆర్ఆర్ తో పాటూ పలు సినిమాలు జపాన్ భాషలో రిలీజై బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో జూ. ఎన్టీఆర్ దేవర సినిమాను కూడా జపాన్ లో రిలీజ్ చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేశారు.అయితే తెలుగు సినిమాలు జపాన్ మీద ఫోకస్ చేయడానికి కారణముంది. ఇండియన్ సినిమాలకు జపాన్ లో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటివరకు జపాన్ లో టాప్1లో ఆర్ఆర్ఆర్ ఉండగా, ఆ తర్వాత ముత్తు, బాహుబలి2, త్రి ఇడియట్స్ ఉన్నాయి. ఇప్పుడు దేవరకు సరైన రీతిలో ప్రమోషన్స్ చేసి ఈ సినిమాను టాప్ లో నిలపాలని చూస్తున్నాడు ఎన్టీఆర్. అందుకే నెల రోజుల ముందు నుంచే ఎన్టీఆర్ ఆన్‌లైన్ ద్వారా ప్రమోషన్స్ స్టార్ట్ చేశాడు.జపాన్ దేశంలో పైరసీ నిషేధం కావడంతో మిగిలిన దేశాల మాదిరిగా అక్కడ ఓటీటీ కంటెంట్ మొత్తం ఉండదు. అన్నీ గవర్నమెంట్ కంట్రోల్ లోనే ఉంటాయి. అందుకే ఎంత లేటైనా సరే మన సినిమాలను ఆ దేశంలో రిలీజ్ చేయాలని చూస్తుంటారు దర్శకనిర్మాతలు. దేవరను ప్రమోషన్స్ లో భాగంగా ఎన్టీఆర్ వచ్చే నెల 22న జపాన్ వెళ్లనున్నట్టు చిత్ర బృందం తెలిపింది.




# డబుల్ ఎంటర్టైన్మెంట్ తో మ్యాడ్ స్క్వేర్

2023లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ మ్యాడ్ కు సీక్వెల్ గా మ్యాడ్ స్క్వేర్ ను అనౌన్స్ చేసినప్పటి నుంచి ఈ సినిమా కోసం అందరూ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దానికి తోడు ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన లడ్డు గాని పెళ్లి, స్వాతి రెడ్డి సాంగ్స్ ఆడియన్స్ కు విపరీతంగా నచ్చేశాయి. దీంతో మ్యాడ్ స్క్వేర్ పై అంచనాలు బాగా పెరిగాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరింత పెంచడానికి మ్యాడ్ స్క్వేర్ నుంచి టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ రిలీజైన 10 నిమిషాల్లోనే సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యేంతగా అందులోని కంటెంట్ ఉంది. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన మ్యాడ్ స్క్వేర్ ఓ కొత్త స్టోరీలైన్ తో మరింత ఎంటర్టైనింగ్ గా రూపొందినట్టు టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. మ్యాడ్ లో నవ్వులు పూయించిన నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు(లడ్డు) ఈ సినిమాలో నెక్ట్స్ లెవెల్ లో ఎంటర్టైన్ చేయడానికి రెడీ అయినట్టు తెలుస్తోంది. సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచడంలో టీజర్ చాలా బాగా సక్సెస్ అయింది. టీజర్ లోని ప్రతీ డైలాగ్ ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుంది. టీజర్ అంత ఎలివేట్ అవడానికి భీమ్స్ సిసిరోలియో బీజీఎం కూడా ఓ కారణం. ఈ సినిమాకు ప్రముఖ సినిమాటోగ్రఫర్ శ్యామ్ దత్ కెమెరా బాధ్యతలు తీసుకోగా, నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరించాడు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మించగా నాగవంశీ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. మార్చి 29న రిలీజ్ కానున్న ఈ సినిమాతో ఆడియన్స్ కు అన్‌లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్ పక్కా అని టీజర్ చూశాక క్లారిటీ వచ్చేసింది.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.